# <u>బంగ్లాదేశ్ లో ఎన్నికల పై ప్రశ్నకు విదేశీ ప్రవక్త సమాధానము</u>

జనవరి 5, 2014

జనవరి 5, 2014 న బంగ్లాదేశ్ లో జరిగిన ఎన్నికల పై అడిగిన ప్రశ్న కు విదేశీ ప్రవక్త ఈ క్రింది విధముగా జవాబు ఇచ్చారు:

"5 జనవరి న బంగ్లాదేశ్ లో జరిగిన ఎన్నికలు ఒక రాజ్యాంగ పరమైన అవసరము. బంగ్లాదేశ్ యొక్క ఆంతరంగిక మరియు రాజ్యాంగ ప్రక్రియ లో అవి ఒక భాగము. వారి ఆశలకు అనుగుణముగా వారి భవిష్యత్తు ను మరియు వారి ప్రతినిధులను ఎన్నికోవటమనేది బంగ్లాదేశ్ ప్రజల చేతుల్లో వుంది. హింస ఎప్పటికీ భవిష్యత్తు ను నిర్ణయించలేదు మరియు నిర్ణయించ కూడదు. బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్య ప్రక్రియలను వాటి బాట ప్రకారము నడిచేలా అనుమతించాలి."

న్యూ ఢిల్లీ

జనవరి 5, 2014